

# ఆలోచించు

## ఈ ప్రాముఖ్యమైన ప్రశ్నల గురించి ఆలోచించు

మరణం గురించీ, దాని తరువాత జరిగేవాటి గురించీ మనుషులు ఎందుకు భయపడుతున్నారు? ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు తమ పరిస్థితిని అంగీకరించకుండా దివాళా, నాశనంలోకి వెళ్ళిపోయినట్టే ఇది కూడానా?

సొలొమోను జ్ఞానపూర్వకంగా ఇలా అన్నాడు, "బుద్ధిమంతుడు అపాయము వచ్చుట చూచి దాగును, జ్ఞానము లేనివారు యోచింపక ఆపదలో పడుదురు" (సామెత 22:3). దేవుడు అంటున్నాడు, "అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 2:23). ఈ తీర్పులో అందరూ ఉన్నారు. మినహాయింపులు లేవు.

"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది" (1తిమోతి 1:15). లోకాల సృష్టికర్త దైవకుమారుడు యేసు నీకు చేసినదానిని గమనించు. నిన్ను పాపంనుండీ, దాని భయానకమైన ఫలితాల నుండీ రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడు. ఆయన మరణం ఈ లోకం కనీవినీ ఎరుగని మహా సంఘటన. ***ఈ మంచి వార్తను నీవు నమ్ముతున్నావా?***

దేవుడు అంటున్నాడు, "ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:7). ఈ ప్రశస్తమైన రక్తమొక్కటే పవిత్ర దేవుణ్ణి సంతృప్తిపరుస్తుంది. క్రీస్తులో విశ్వాసముంచిన ప్రతి ఒక్కరిపై పాపం అనే మచ్చను తుడిచివేస్తుంది. ***నీవు అలా శుద్ధుడివైనావా?***

Te-108

కాకున్నట్టయితే రక్షణకు ఇదొక్కటే మార్గం. దేవుడు అంటున్నాడు, "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ.కా. 4:12).

## ఈ అత్యవసరమైన ఆజ్ఞ వినండి

"ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచిచూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ.కా. 17:30). "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశింతురు" (లూకా 13:3).

## ఈ అద్భుతమైన ప్రకటన విశ్వసించండి

"దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1యోహాను 5:13). యేసును వ్యక్తిగత రక్షకునిగా, ప్రభువుగా ఒప్పుకొన్న వారందరికీ నిశ్చయత చేకూర్చే అద్భుత వాక్కులివి. ***ఆయనను నీవు అంగీకరించావా?***

యేసు అన్నాడు, "నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును" (యోహాను 14:3). ఆ శాశ్వత ప్రేమ సదనంలో పాపం, దుఃఖం, బాధ, మరణం శాశ్వతంగా సమసిపోతాయి. ***దానిని నీ గృహంగా చేసుకుంటావా?***

## క్రీస్తు లేకుండా జీవితం అంతం - ఆలోచించు

దేవుడు అంటున్నాడు, "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" (ప్రకటన 20:15). ఇది బైబిలులోని చివరి పుస్తకంలో ఉన్న చివరి హెచ్చరిక. ఈ హెచ్చరికనుబట్టి రానున్న తీర్పును తప్పించుకుంటావా?

"కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచియుండును" (యోహాను 3:36). అపనమ్మకానికి నీవు చెప్పగల సాకు లేదు. ఆ ఫలితాల నుండి తప్పించుకోగలిగే మార్గం లేదు. **ఈ హెచ్చరికలు వింటున్నావా?**

దేవుని వాగ్దానాలు, హెచ్చరికలు అన్నీ నీ ప్రస్తుత, శాశ్వత ఆనందం కోసమే. కాబట్టి వాటిని నమ్మి వినయంతో దేవునివైపు తిరుగు. ఆయన ధారాళంగా క్షమిస్తాడు.

**క్రైస్తవ సత్య గ్రంథశాల**

ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201

Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201